# ప్రజల ఆశీర్వాదంతో 80 సీట్లు గెలుస్తాం



హుస్నాబాద్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న వినోద్‌కుమార్

- కాంగ్రెస్ చేతుల్లోకి వెళ్తే రాష్ట్రం కుక్కలు చింపిన విస్తరే..
- బీఆర్‌ఎస్ పాలనలో సుస్థిర పాలన
- రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్

హుస్నాబాద్, నవంబర్ 25 : ప్రజల ఆశీర్వాదంతో తెలంగాణలో 80 సీట్లు గెలుస్తామని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ ధీమా వ్యక్తంచేశారు. శనివారం హుస్నాబాద్‌లోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్‌తో కలిసి మాట్లాడారు. ప్రజలు కాంగ్రెస్‌ను నమ్మి ఓటు వేస్తే వారి చేతుల్లో రాష్ట్రం కుక్కలు చింపిన విస్తరి అవుతుందన్నారు. కాంగ్రెస్ పాలనలో మత ఘర్షణలు, బాంబు పేలుళ్లు, కర్ఫ్యూలు, ప్రజల మధ్య వైషమ్యాలు పెరిగి, రాష్ట్ర అభివృద్ధి కుంటుపడిందన్నారు. కాంగ్రెస్‌లో అధికారం, పదవుల కోసం కొట్లాడుకునే నాయకులు ఉన్నారని, ప్రజలకు సేవ చేసేవారు లేరని ఆరోపించారు. బీఆర్‌ఎస్ పాలనలో మత కలహాలు, బాంబు పేలుళ్లు లేవని, ప్రజలంతా ప్రశాంతమైన జీవనం కొనసాగిస్తున్నారన్నారు. వ్యవసాయం గురించి అవగాహన లేని కాంగ్రెస్ నాయకులు రేపు పాలన ఎలా కొనసాగిస్తారని ప్రశ్నించారు. మూడు గంటల కరెంటు, 10హెచ్‌పీ మోటర్లు సరిపోతాయని చెప్పడం వారి అవగాహన లోపానికి నిదర్శనమన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను ప్రజలు ఎప్పుడో తిరస్కరించారని, తెలంగాణను అభివృద్ధి చేసిన బీఆర్‌ఎస్ వైపే ప్రజలు ఉన్నారన్నారు. ప్రజలు కాంగ్రెస్ నాయకులు చెప్పే మాటలకు మోసపోవద్దని, కారు గుర్తుకు ఓటు వేసి కేసీఆర్‌ను హ్యాట్రిక్ సీఎంను చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# కాంగ్రెస్ నాయకులను అడ్డుకోండి



హుస్నాబాద్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న హనుమకొండ జడ్పీ చైర్మన్ డాక్టర్ సుధీర్‌కుమార్

- దళితులంతా బీఆర్‌ఎస్ వెంటే ఉన్నారు..
- దళితబంధు, 24 గంటల కరెంట్ మీరు పాలించే రాష్ట్రాల్లో చూపిస్తారా..?
- పీవీని అవమానించిన కాంగ్రెస్
- గౌడకులస్తులకు పొన్నం ద్రోహం చేశారు..
- హనుమకొండ జడ్పీ చైర్మన్ డాక్టర్ మారెపల్లి సుధీర్‌కుమార్

హుస్నాబాద్ టౌన్, నవంబర్ 25 : దళితులకు న్యాయం చేయని కాంగ్రెస్ నాయకులను దళితవాడలకు రాకుండా అడ్డుకోవాలని హనుమకొండ జడ్పీ చైర్మన్ డాక్టర్ మారెపల్లి సుధీర్‌కుమార్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో దళితబంధును చూపెడుతారా..? 24గంటల కరెంట్ మీ రాష్ట్రాల్లో అమలు చేస్తున్నారా..? దమ్మంటే నిరూపించాలని కాంగ్రెస్ నాయకులకు సవాల్ విసిరారు. హుస్నాబాద్ బీఆర్‌ఎస్ కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. తెలంగాణలో అమలవుతున్న పథకాలను మీ పాలిత రాష్ట్రాల్లో అమలు చేయలేక అబద్ధాలు మాట్లాడుతున్నారని కాంగ్రెస్ నాయకులపై ధ్వజమెత్తారు. మీ పాలిత రాష్ట్రాల్లో ఇలాంటి పథకాలు అమలు చేస్తున్నామని కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంక గాంధీ, హుస్నాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి పొన్నం ప్రభాకర్‌గౌడ్ చూపిస్తే తక్షణమే మా పదవులకు రాజీనామా చేసి, సన్యాసం పుచ్చుకుంటామన్నారు. మాజీ ప్రధాని పీవీ నర్సింహరావును అవమానించిన విషయాన్ని మరిచిపోయి హుస్నాబాద్ సభలో కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీ ఆయన గురించి మాట్లాడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. 55 ఏండ్ల పాటు పాలించిన కాంగ్రెస్ పాలనలో దళితులు, పేదలు ఎందుకు అభివృద్ధి చెందలేదనే విషయాన్ని సమాధానం చెప్పాలన్నారు. దేశంలో కుల వివక్షత పెరగకుండా దళితులు అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ దళితబంధును తీసుకువచ్చిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. గౌడ కులస్తుల గురించి ఎన్నడూ మాట్లాడని పొన్నం ప్రభాకర్‌గౌడ్ తన సామాజిక వర్గం కరీంనగర్‌లో వేలాదిగా ఉన్న హుస్నాబాద్‌కు ఎందుకు వచ్చారో సమాధానం చెప్పాలన్నారు. సైదాపూర్ మండలంలోని సర్వాయిపాపన్న గుట్టను లీజ్‌కు తీసుకున్న విషయాన్ని ఈ ప్రాంత ప్రజలు మరిచిపోలేదనే విషయాన్ని పొన్నం గుర్తుపెట్టుకోవాలని సూచించారు. విలేకరుల సమావేశంలో ఎల్కతుర్తి ఎంపీపీ మేకల స్వప్న, వ్యవసాయ మార్కెట్ మాజీ కమిటీ చైర్మన్ లింగాల సాయన్న, మున్సిపల్ మాజీ చైర్మన్ సుద్దాల చంద్రయ్య, చౌటపల్లి సర్పంచ్ రమేశ్, పాటు హుస్నాబాద్ నియోజకవర్గంలోని ఆయా మండలాల బీఆర్‌ఎస్ దళిత నాయకులు పాల్గొన్నారు.



నందారంలో కారు గుర్తుకు ఓటేయాలని ప్రచారం చేస్తున్న జడ్పీటీసీ మంగ

## మూడోసారి బీఆర్‌ఎస్‌ను ఆశీర్వదించాలి

### -ఎన్నికల ప్రచారంలో జడ్పీటీసీ భూక్యా మంగ

అక్కన్నపేట, నవంబర్ 25 : ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి బీఆర్‌ఎస్‌ను ముచ్చటగా మూడోసారి ఆశీర్వదించాలని జడ్పీటీసీ భూక్యా మంగ అన్నారు. శనివారం మండలంలోని నందారం, మల్‌చెర్వుతండా, రేగొండ, గోవర్ధనగిరి గ్రామాల్లో ఆమె స్థానిక బీఆర్‌ఎస్ ముఖ్యనాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ... తెలంగాణ ఉద్యమ పార్టీ, వ్యతిరేక పార్టీలకు మధ్య ఈ ఎన్నికలు జరుగుతున్నాయన్నారు. ఈ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి సతీశ్‌కుమార్‌ను గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు పెసరు సాంబరాజు, మాజీ జడ్పీటీసీ మాలోత్ రామచంద్రం, పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు శోభారాణి, రమ, నిర్మల, లింగాల శ్రీనివాస్, గుగులోత్ తిరుపతినాయక్, రాజునాయక్, గ్రామాల పార్టీ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీఆర్‌ఎస్ ఇంటింటి ప్రచారం



8వ వార్డులో ప్రచారం చేస్తున్న మున్సిపల్ కోఆప్షన్ సభ్యురాలు లలిత

హుస్నాబాద్ టౌన్, నవంబర్ 25 : పట్టణంలోని పలు వార్డుల్లో శనివారం ప్రజాప్రతినిధులు, నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ అభ్యర్థి వొడితెల సతీశ్‌కుమార్‌ను గెలిపించాలని వారు ఓటర్లను కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ అయిలేని అనిత, బీఆర్‌ఎస్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్టి గోపాల్‌రెడ్డి, కౌన్సిలర్లు మిర్యాల రమేశ్, జనగామ రత్నమాల, కోఆప్షన్ సభ్యురాలు కాశబోయిన లలిత, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చెన్నబోయిన దేవేందర్, మాజీ కౌన్సిలర్లు నమిలికొండ రాజయ్య, పచ్చిమట్ల ప్రతిభ, బీఆర్‌ఎస్ నాయకులు ముప్పిడి రాజిరెడ్డి, యాటకార్ల స్వరూప, బండి పుష్ప, కూతాటి విజయ భాస్కర్, మిల్కూరి రవీందర్, నమిలికొండ రాజు, రమేశ్ ఉన్నారు.

## బతుకమ్మలు, బోనాలతో 'వొడితెల'కు స్వాగతం



12,13వ వార్డుల్లో బతుకమ్మలు, బోనాలతో ఊరేగింపుగా వస్తున్న మహిళలు

హుస్నాబాద్ టౌన్, నవంబర్ 25 : పట్టణంలో శనివారం బీఆర్‌ఎస్ నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యే సతీశ్‌కుమార్‌కు మద్దతు పలికారు. 5, 12,13 వార్డుల్లోని మహిళలు బతుకమ్మలు, బోనాలతో ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. సతీశ్‌కుమార్‌ను గెలిపిస్తామంటూ నినదించారు.

## కారు గుర్తుకు ఓటేయాలి

కోహెడ, నవంబర్ 25 : మండలంలో బీఆర్‌ఎస్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మండల కేంద్రంలో ప్యాక్స్ చైర్మన్ పేర్యాల దేవేందర్‌రావు, గ్రామ శాఖ అధ్యక్షుడు బండ వెంకటస్వామి ఇంటింటికీ తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఆవుల మహేందర్, నాయకులు గవ్వ వంశీధర్‌రెడ్డి నారాయణపూర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బస్వాపూర్‌లో కొక్కుల సురేశ్, కొక్కుల రమేశ్ ఇంటింటి ప్రచారం చేశారు.



కోహెడలో ప్రచారం చేస్తున్న బండ వెంకటస్వామి

## బీఆర్‌ఎస్‌లో చేరిన బీజేపీ వార్డు కౌన్సిలర్



వేణుయాదవ్‌కు గులాబీ కండువా కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్

హుస్నాబాద్, నవంబర్ 25 : మున్సిపల్ 8వ వార్డు బీజేపీ కౌన్సిలర్ మ్యాదరవేని వేణు యాదవ్ శనివారం రాత్రి హుస్నాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ వేణుతోపాటు ఆయన అనుచరులకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు బొజ్జ హరీశ్, గోవిందు రవి, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు ఎండీ అన్వర్, చిట్టి గోపాల్‌రెడ్డి, దొంతరబోయిన శ్రీనివాస్ పాల్గొన్నారు.

## బీఆర్‌ఎస్‌లో భారీగా చేరికలు

హుస్నాబాద్, నవంబర్ 25 : హుస్నాబాద్‌లోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన ఏఐఎస్‌బీ నాయకులు 200 మంది శనివారం గవ్వ వంశీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో సైదాపూర్ ఎంపీపీ ప్రభాకర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు తిరుపతిరెడ్డి, విజయ్‌పాల్‌రెడ్డి, రాగుల శ్రీనివాస్ పాల్గొన్నారు.



బీఆర్‌ఎస్‌లో చేరిన యువకులతో ఎమ్మెల్యే సతీశ్‌కుమార్